నేడు హాకీ నియర్ బై ఏరియా క్రీడలు

రెబ్బెన, అక్టోబర్ 12: బెల్లంపల్లి , మందమర్రి ఏరియాల హాకీ జట్లకు నియర్ బై ఏరియా క్రీడలు నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ మురహరి రావు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో ఉన్న శ్రీ భీమన్న క్రీడా మైదానంలో శుక్రవారం ఈ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 90వ వార్షిక క్రీడల్లో భాగంగా నిర్వహించే నియర్ బై హాకీ ఏరియా క్రీడల్లో కంపెనీ స్థాయిలో తలపడే క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు ఈ పోటీలు నిర్వహిస్తామని, క్రీడాకారులు సకాలంలో హాజరవ్వాలని కోరారు.

కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

రామగిరి అక్టోబర్ 12 : సంస్థకు వచ్చిన లాభాల్లో తమకూ వాటా కల్పించాలని ఆర్జీ – 3లోని కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఐఎఫ్‌టీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల వెంకన్న, నాయకులు ఎస్. రమేశ్, వెంకటేశ్, నరేందర్, పద్మ, లక్ష్మి, సరోజన, కనకలక్ష్మి, మల్లమ్మ, రాజ్యలక్ష్మి, భాగ్య, శాంతమ్మ, రాములు, రవి, చంద్రమౌళి, ఎం లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 12: సింగరేణి యాజమాన్యం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ ఇన్‌చార్జి రాజరత్నం కోరారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యం ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తోందని తెలిపారు. దీని వల్ల కార్మికులకు అన్యాయం జరుగుతున్నదన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నాయకులు ఎల్. ప్రకాశ్, జే. రవీందర్, బీ. అన్నారావు, బుర్ర తిరుపతి, గోవర్ధన్, కొండ్ర సత్యనారాయణ, రాజయ్య, అశోక్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి, అక్టోబర్ 12: సింగరేణి ఏరియా దవాఖానలో సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ దవాఖాన పిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ కోరారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దవాఖాన సూపరింటెండెంట్ రామల శౌరికి గురువారం వినతిపత్రం సమర్పించారు. గైనకాలజిస్ట్, అనస్థీషియా వైద్యులు ఉన్నప్పటికీ ప్రసవాలు చేయడం లేదని ఆరోపించారు. సెలవుపై వెళ్లిన వైద్యుడి స్థానంలో మరో వైద్యుడిని, జనరల్ ఫిజీషియన్ వైద్యుడిని నియమించాలని కోరారు. దవాఖానలో రెఫరల్ కేసులను తగ్గించి ఇన్‌పేషెంట్ల సంఖ్య పెంచి దవాఖానను కాపాడాలని తెలిపారు. నాయకులు సిరిశెట్టి సత్యనారాయణ, చెవిటి సుదర్శన్, ధార స్వరూపారాణి, సోకాల శ్రీనివాస్,భోగి శ్రీనివాస్, రజనీకుమారి, తాళ్లపల్లి రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

వెంటనే బకాయిలు చెల్లించాలి

శ్రీరాంపూర్, అక్టోబర్ 12: సింగరేణి సంస్థకు వివిధ విద్యుత్ పరిశ్రమలు ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య కోరారు. గురువారం ఎస్సార్పీ 1 గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ నుంచి బొగ్గు తీసుకున్న విద్యుత్ పరిశ్రమలు కోట్ల రూపాయలు బకాయిలున్నాయని చెప్పారు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను యాజమాన్యం వాయిదా వేయించిందన్నారు. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. సమస్యలను దృష్టికి తీసుకెళ్లే కార్మికులపై యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు దిగుతున్నదని ఆరోపించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఏరియా కార్యదర్శి కే వేణు, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, నాయకులు బాపు, అఫ్రోజ్‌ఖాన్, లచ్చయ్య, అనంతరెడ్డి పాల్గొన్నారు.

రెస్క్యూ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తాం

■ టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి

ఈపీ ఆపరేటర్లతో మాట్లాడుతున్న ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్ కాలనీలో రెస్క్యూ సిబ్బందితో మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 12: రెస్క్యూలో పని చేసే సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి హామీనిచ్చారు. డివిజన్ ఉపాధ్యాక్షుడు ఐలి శ్రీనివాస్‌తో కలిసి రెస్క్యూస్టేషన్‌లో సిబ్బందిని కలుసుకొని జోనల్ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని గురువారం అభినందించారు. సంస్థలో విపత్కర పరిస్థితులు ఎదురైనపుడు తమ ప్రాణాలను పణంగా పెట్టి అత్యంత సాహసోపేతంగా విధులు నిర్వహించి, రెస్క్యూ సిబ్బందిని యాజమాన్యం ప్రత్యేకంగా చూడాలని కోరారు. రెస్క్యూలో పని చేస్తున్న వారికి అవసరమైన అలవెన్సులు, ప్రతిభ చూపిన వారికి ఆర్థిక ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. ప్రతి డివిజన్‌లో రెస్క్యూ సిబ్బందికి ప్రత్యేకమైన క్వార్టర్ కేటాయించేలా యాజమాన్యాన్ని కోరారు.

హక్కులు సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దే..

రామకృష్ణాపూర్, అక్టోబర్ 12: కార్మికులకు అనే హక్కులు సాధించిపెట్టిన ఘనత టీబీజీకేఎస్‌కే దక్కుంతుందని మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ అన్నారు. గురువారం ఆర్కేపీ ఓసీపీలో టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి మిట్టపోషం అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి సంపత్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన బకాయలు, ఏరియర్స్, ప్రమోషన్స్, 32 శాతం లాభాల వాటా వంటి హక్కులు టీబీజీకేఎస్ యూనియన్ వల్లే సాధ్యమైందన్నారు. బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, యూనియన్ నాయకులు శంకర్‌రావు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి రాజిరెడ్డి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రమేశ్, ఆసం శంకర్, సయ్యద్ అబ్బాస్, తిరుపతి, రాజ్‌కుమార్, పెంట కుమార్, స్వామి, చంద్రయ్య, రవీంద్ర, సంపత్, రుద్రవరం సదానందం, సుదర్శన్, శ్రీనివాస్, కొట్టె రవి, పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్ల సమస్యలపై..

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 12: ఆర్జీ–2 ఏరియాలోని ఓసీపీ–3లో ఈపీ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు. గురువారం ఓసీపీ–3 ప్రాజెక్టులో ఈపీ ఆపరేటర్లను కలువగా, పలు సమస్యలు దృష్టికి తీసుకవచ్చారు. యంత్రాల గ్లాస్ క్లీనింగ్, టెంపర్ క్యాబిన్ల క్లీనింగు కోసం సింటెక్స్ ట్యాంకు, వ్యాక్యూమ్ క్లీనర్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. పిట్ కార్యదర్శి కొంగర రవీందర్, కస్తూరి గణేశ్, గజ్జి ఓదెలు, ఎల్కలపల్లి సదయ్య, కల్లూరి రాజయ్య, కూర తిరుపతి, రాజశేఖర్‌రెడ్డి, సతీశ్, సదానందం, ఆకుల రాజిరెడ్డి, మామిడాల తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మేడిపల్లి సంపత్

సంజయ్‌ని సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యువకుడిని సన్మానించిన టీబీజీకేఎస్

శ్రీరాంపూర్, అక్టోబర్ 12: ఆర్కే 7గని మేనేజర్ సాయిప్రసాద్ కుమారుడు సంజయ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఏ)కు ఎంపికవడంతో గురువారం శ్రీరాంపూర్ కాలనీలో టీబీజీకేఎస్ నాయకులు సన్మానించారు. టీబీజీకేఎస్ బ్రాంచ్ కార్యదర్శి భూపతి అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి తొంగల రమేశ్, పిట్ కార్యదర్శి మెండ వెంకటి, ఆర్కే 7గని మేనేజర్ సాయిప్రసాద్ శాలువాలతో సన్మానించారు. సంజీవ్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సేఫ్టీ ఆఫీసర్ రవిశంకర్, డిప్యూటీ మేనేజర్ రవీందర్, వెంకట్‌రావు, బాలకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుదుత్పత్తి పై ప్రత్యేక దృష్టి

డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు

ఎస్టీపీపీలో డైరెక్టర్ సత్యనారాయణరావు

జైపూర్, అక్టోబర్ 12: సోలార్ విద్యుదుత్పత్తిపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ రావు తెలిపారు. మండల కేంద్రంలోని సింగరేణి విద్యుత్ కేంద్రాన్ని గురువారం ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఎస్టీపీపీలో ఏర్పాటు చేసిన 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. సోలార్ విద్యుదుత్పత్తిపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఎస్టీపీపీ ప్రాంగణంలో హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం నెలకొల్పడానికి యాజమాన్యం ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం థర్మల్ విద్యుత్తుతో పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో ఈ ప్లాంటును సౌర విద్యుత్ తో నడపడం ద్వారా పర్యావరణానికి హాని లేకుండా గ్రీన్ హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడానికి యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రానికి సౌర విద్యుత్తును అనుసంధించడానికి చేయాల్సిన మార్పులు, చేర్పులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సుమారుగా 500 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, జీఎం బస్విరెడ్డి, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్స్ విశ్వనాథరాజు, జీఎం సోలార్ జానకీరాం, ఎస్‌వోటూ డైరెక్టర్ కేవీ రావు, ఏజీఎం సివిల్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు సముద్రాల శ్రీనివాస్ పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై సమీక్ష

గోదావరిఖని, అక్టోబర్ 12: అన్ని ఏరియాల జీఎంలతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఉత్పాదకతపై సింగరేణి డైరెక్టర్లు ఎన్వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓసీపీలో నిర్దేశించి ఓబీ, ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి ప్రణాళికలు, ఓబీ తరలింపు, ఉపరితల, భూగర్భ గనుల్లో యంత్రాల వినియోగం, వాటి పనితీరుపై సూచనలు చేశారు. జీఎం చింతల శ్రీనివాస్, ఇంజినీర్ రాంమ్మూర్తి, ఏజెంట్ బానోతు సైదులు, చిలక ప్రసాద్, పీవో చంద్రశేఖర్, ఆంజనేయులు, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పవర్ ప్లాంట్ పనుల పరిశీలన

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 12: మండలంలోని శివలింగాపూర్ గ్రామ సమీపంలో కొనసాగుతున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ సూచించారు. సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను జీఎం సంజీవ రెడ్డి, సోలార్ జీఎం జానకీరాంతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. చెన్నూర్ 1 ఇంక్లైన్ గని ఆవరణలో త్వరలో ప్రారంభమవుతున్న 27.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ స్థల పరిశీలన, చెన్నూర్ 2 ఇంక్లైన్ గని ఆవరణలో 11 మెగావాట్ల సోలార్ విద్యుత్ పనులను ఆయన పరిశీలించారు. 11 మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తి ప్రారంభించి ఎన్పీడీసీఎల్‌కు అనుసంధానం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్టీపీపీ జనరల్ మేనేజర్ బస్వీరెడ్డి, వర్క్‌షాప్ జీఎం ప్రిజ్లాడ్ డైరెక్టర్ కే వీ రావు, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న శ్రీరాంపూర్ జీఎం సంజీవ రెడ్డి

విద్యార్థులతో బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

అన్ని రంగాల్లో రాణించాలి

రెబ్బెన, అక్టోబర్ 12: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ సూచించారు. గోలేటిటౌన్ షిప్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. సింగరేణి హైస్కూల్ విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్స్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, స్కౌట్స్ అండ్ గైడ్స్‌లలో రాణించాలని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. బెల్లంపల్లి ఏరియా డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, సీనీయర్ పీవో ప్రశాంత్, హెచ్ఎంలు సంతోశ్, రవితేజ, పీఈటీ భాస్కర్, సృజ నకుమారి, తదితరులున్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు

సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు, ఉపాధ్యాయులతో కలిసి బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు విద్యార్థులను దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తకాలను రివిజన్ చేయడంతో పాటు బతుకమ్మ, దసరా పండుగ సంస్కృతిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, సీనీయర్ పీవో ప్రశాంత్, తదితరులున్నారు.